# నగరంలో స్మార్ట్ రోడ్లు : కమీషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్, నవంబరు 16,ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న మూడు సర్కిళ్ళ లోనూ పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం మోడల్‌లో స్మార్ట్ రోడ్లను 11 ప్రాంతాల్లో నిర్మించేందుకు 17 కి.మీల రోడ్డు సర్వేను డ్రోన్‌ల ద్వారా నిర వ్హిస్తున్నామని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నగరంలో స్మార్ట్ రోడ్ల కోసం శనివారం ఉదయం డ్రోన్‌ల ద్వారా సర్వేను నిర్వహించామని ఈ సర్వేలో రోడ్డుపై ఉన్న గుంతలు,డివైడర్,పేపర్ బ్లాగ్స్ ,ఫుట్‌పాత్‌లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైప్‌లైన్‌లు పరిగణలో ఉంచుకొని రోడ్ సర్వేను చేస్తున్నట్లు తెలిపారు.స్మార్ట్ రోడ్ల ద్వారా కేవలం నాణ్యమైన రోడ్లనే కాకుండా పబ్లిక్ ప్రైవేటు బాగస్వామ్య మోడల్ ద్వారా ఆదాయం పెంచే వనరులను కల్పించే విధంగా ప్రణాళికను రూపొందిస్తున్నామన్నారు. స్మార్ట్ రోడ్లను నిర్మించడమే కాక,ఒక సంవత్సరం పాటు వాటి నిర్వహణ భాధ్యత కూడ ఏజెన్సీ వారిదేనన్నారు. సర్కిల్ పరిధి లోని బిఆర్‌పి రోడ్,కెటి రోడ్,నెహ్రూ రోడ్,కుమ్మరిపాలెం సెంటర్,సితార సెంటర్లో 7.3 కిలోమీటర్లు,సర్కిల్-2 పరిధిలో బిఆర్‌టిఎస్ రోడ్,సాంబమూర్తి రోడ్,జిఎస్ రాజు రోడ్,కండ్రిక జంక్షన్‌లో 6.2 కి.మీ.సర్కిల్-3 పరిధిలో హెచ్‌టి లైన్,గురునానక్ కాలనీ మెయిన్ రోడ్,పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్‌లో 4.14కి.మీ.లు.మొత్తంగా కార్పొరేషన్ పరిధలో 17 కి.మీలు స్మార్ట్ రోడ్లను నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ సర్వేలో డిఇఇ సింధూర,ఎఇలు,సెక్రటరీలు,డ్రోన్ సర్వేలెన్స్ టీం తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ తెగల ప్రజలకు చట్టాలపై అవగాహన

**వీరులపాడు నవంబర్ 16 ప్రభాతవార్త :** షెడ్యూల్ క్యాస్ట్ , షెడ్యూల్ తెలగ ప్రజలు చట్టాలు, చట్ట ప్రకారం వారికున్న హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సిఐడి అదనపు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ డి ప్రసాద్ తెలిపారు. క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ విజయవాడ వారి ఆధ్వర్యంలో మండలంలోని రంగాపురం గ్రామంలో శనివారం దళితులు గిరిజనులుకు చట్టాలు, వారికున్న హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి వి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో ఎస్సీ, ఎస్టీల పట్ల ఎవరైనా వివక్ష చూపినా, దాడులకు పాల్పడిన సందర్భాలలో తీసుకోవలసిన చర్యలపైన అవగాహన కల్పించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రేడ్ వన్ అధికారి జి కళ్యాణి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలపై దాడులకు పాల్పడిన సందర్భాలలో తీసుకోవలసిన చర్యలపైన అవగాహన కల్పించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రేడ్ వన్ అధికారి జి కళ్యాణి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలపై దాడులకు పాల్పడిన సందర్భంలో ప్రభుత్వాల నుండి రావలసిని సహాయాలు చట్టాలలో వారికున్న వెలుసుబాటు గురించి ఉదాహరణలతో సహావివరించారు. ఈ కార్యక్రమంలో సిఐడి ఇన్స్పెక్టర్ బి అంకమ్మరావు సబ్ ఇన్స్పెక్టర్ లు ఈ అప్పన్న , ఎన్ సతీష్ బాబు, నందిగామ రూరల్ సీఐడీ చవాన్, తహసిల్దార్ షేక్ హుస్సేన్ ఎంపీడీవో అరుంధతీ దేవి, వీరులపాడు సబ్ ఇన్స్పెక్టర్ అనిల్, గ్రామ సర్పంచి రమావత్ కోటి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు






**మైలవరం, నవంబరు 16, ప్రభాతవార్త :** కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ మైలవరం శాఖలో 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు సందర్భంగా ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్ కృష్ణాజిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ టి. సాంబశివరావు మాట్లాడుతూ గ్రంధాలయ ఉత్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య వంటి మహనీయుల కృషి ఫలితంగా నేడు గ్రంధాలయాలు ఆధునిక దేవాలయాలుగా బాసిల్లుతున్నాయన్నారు. అనంతరం మైలవరం ఎస్ఆర్ఎస్‌విఆర్‌జిఎన్ఆర్ జడ్‌పి బాయ్స్ హైస్కూల్ పిఈటి ఎం రవికుమార్ మాట్లాడుతూ విద్యార్ధులు సెల్ ఫోన్లకు బానిస కాకుండా గ్రంధాలయానికి వచ్చి పుస్తక పఠనం పెంపొందించుకోవాలని కోరారు. ఈ గ్రంధాలయ వారోత్సవాల్లో సీనియర్ పాత్రికేయులు మన్నే సాంబశివరావు, రాజారెడ్డి, మన్నే శ్రీనివాస్, యూనియన్ సభ్యులు, పాత్రికేయ మిత్రులు దొంకెన నాగరాజు, బొమ్మదేవర బాలు, చండీ నాగప్రసాద్, కోయ శివరామకృష్ణ, వంకా సాంబశివరావు, కెఎన్‌విడి ప్రసాద్, ఎన్ శ్రీనివాస్, కె.రాజు, డేవిడ్, నరేష్, బాబు, శ్రీధర్, విద్యార్ధినీ విద్యార్ధులు పాఠకులు గ్రంధాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్, విజయవాడ, విశాఖలకు ఎయిరిండియా విమానాల పెంపు

**అమరావతి, నవంబర్ 16, ప్రభాత'వార్త' :** తమ శీతాకాల షెడ్యూల్లో భాగంగా హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నుండి తమ విమాన కార్యకలాపాలను 400 కంటే ఎక్కువగా పెంచుతున్నట్లు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఎక్స్‌ప్రెస్ ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్ డా అంకుర్ గార్గ్ ప్రకటించారు. హైదరాబాద్ నుండి 17 దేశీయ గమ్యస్థానాలు, సౌదీఅరేబియాలోని మూడు ప్రధాన విమానాశ్రయాలకు సర్వీస్‌లున్నాయన్నారు. విజయవాడ నుండి అంతర్జాతీయ విమానసర్వీసులందిస్తున్న ఏకైక సంస్థ ఎయిరిండియానే అన్నారు. హైదరాబాద్ నుండి 400 వీక్లివిమానాలు, విజయవాడ నుండి 23 వీక్లి విమానాలు, విశాఖ నుండి 28 వీక్లి విమానాలు, మూడు అంతర్జాతీయ గమ్యస్థానాలకు నడుపుతున్నామన్నారు.

# సమిష్టి సమన్వయంతో జనసేన పార్టీని బలోపేతం చెయ్యాలి

## - ఎన్‌టిఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబర్ 16, ప్రభాతవార్త :** జనసేన పార్టీ కార్యకర్తలు, నేతలు సమిష్టి సమన్వయంతో జనసేన పార్టీని బలోపేతం చెయ్యాలని, జిల్లా, నియోజకవర్గ నామినేటెడ్ పదవుల



కల్పనలో జనసేన నేతలకు న్యాయం జరుగుతుందని ఎన్‌టిఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జగ్గయ్యపేట నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు, నాయకులతో శనివారం ఆయన సమావేశమై గ్రామ, మండలస్థాయి పార్టీ స్థితిగతులపై చర్చించారు. పార్టీని శక్తివంతంగా తీర్చిదిద్దటంలో కృషి చెయ్యాలని, పార్టీ కార్యకర్తలకు, నేతలకు పూర్తి అండదండలు ఉంటాయని ఆయన అన్నారు. పరస్పర సమన్వయంతో పనిచేసి పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చెయ్యాలని సూచించారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో సిఎస్ఈ విద్యార్థినికి బహుమతి

**ఆచార్య నాగర్జున విశ్వవిద్యాలయం,నవంబర్ 16,ప్రభాతవార్త :** వరి ్సటీలోని సైన్స్ కళాశాల్లో ఉన్న కంప్యూటర్ సైన్స్ విభాగం విద్యార్థిని ఎం.గౌతమి రాష్టస్థాయి పోటీల్లో పాల్గొని బహుమతి



సాధించారు.గుంటూరు జెకెసి కళాశాల్లోనిర్వహించిన రాష్ట్రసా ్థయి పెయింటింగ్ పోటీల్లో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ ్వర్యంలో గర్ల్ ్స విజన్ ఫర్ ద ఫ్యూచర్ అనే థీమ్ పై గౌతమి వేసిన పెయింటింగ్ కు ద్వితీయ బహుమతి లభించింది.ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య గంగాధరరావు గౌతమిని అభినందించారు.ఇలాంటి పోటీల్లో పాల్గొని మనలోని ప్రతిభను నిరూపించుకోవాని సూచించారు.ఈ సందర్భంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ కె.లావణ్య,డాక్టర్ బి.బసవేశ్వరరావు,డాక్టర్ సూర్య కామేశ్వరీ,తదితరులు అభినందనలు తెలిపారు.

# కాంస్య పతకం సాధించిన జావీద్ అహ్మాద్

గుంటూరు క్రైమ్,నవంబర్ 16,ప్రభాతవార్త : నవంబర్ 8నుంచి 10వ తేది వరకు పూణేలో జరిగిన వరల్డ్ కెటిల్‌బెల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆసియా /ఓషియానియా కెటిల్ బెల్ చాంపియన్‌షిప్ కు గుంటూరు కు చెందిన ఎండి.జావీద్ అహ్మాద్ పాల్గొని కాంస్య పతకాన్ని సాధించారని ఆంధ్రప్రదేశ్ గిరేవోయ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పి.వి.రాఘవశర్మ తెలిపారు.ఎండి జావీద్ అహ్మాద్ వన్ ఆర్ ్మ లాంగ్ సైకిల్ (24కేజీల) కెటిల్ బెల్ 10నిమిషాల ఈవెంట్‌లో ఒక కాంస్య పతకాన్ని సాధించారు.

# విజయవాడ వార్త

# ఐడియల్ స్కూలులో సైన్స్ ఎగ్జిబిషన్



**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్త:** కృష్ణలంక,సుధాకర్ ఐడియల్ ఇంగ్లీష్ మీడియం స్కూలులో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. 3 నుండి 5వ తరగతి వరకు చిన్నారులు ప్రదర్శించిన ప్రదర్శనలు పలువురిని అలరించాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన స్కూలు ఛైర్మన్ సుధాకరరెడ్డి వీటిని తిలకించి ఇటువంటి సైన్స్ ఎగ్జిబిషన్‌ల వల్ల పిల్లలో సృజనాత్మక పెంపొందుతుందన్నారు. కార్యక్ర ్మంలో స్కూల్ కరస్పాండెంట్ దేవినేని వరలక్ష్మి,ప్రిన్సిపాల్ మారం రామకోటేశ్వరరావు, టీచర్లు,హేమసారిక, ఎం.శిల్ప, శిరీష,లావణ్య,రాధ, జ్యోతిశ్రీ,భూదేవి,నీహారిక,ఉమ,గాయత్రి తదితర టీచర్లతో పాటు 3,4,5 తరగతుల ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,నవంబరు 16,ప్రభాతవార్త:** ప్రజలను సైబర్ సిటిజన్స్‌గా మార్చి సైబర్ నేరాలపై ప్రజల్లో భారీ ఎత్తున అవగాహన కల్పించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు విన్నూత్న పద్దతిలో ముందుకు పోతామని సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. శనివారం కమాండ్ కంట్రోల్ రూం కాన్ఫరెన్స్ హాలులో కమీషనరేట్ పరిధి లోని అన్ని బ్యాంకుల అధికారులతో ఆయన కో-ఆర్డినేషన్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీని కోసం సైబర్ కమాండోలను,సోల్జర్స్‌ను ఏర్పాటు చేసి వారి ద్వారా వారి ఏరియా లోని ప్రజలకు సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతాయి,సైబర్ నేరానికి గురికాకుండా ఉండాలంటే ఏయే జాగ్రత్తలు తీసుకోవాలి?నేరం జరిగిన పక్షంలో ఏ విధంగా 1930కు ఫిర్యాదు చెయ్యాలి?నేరం జరిగిన గంట లోపు ఫిర్యాదు చేస్తే ఎటువంటి సత్ఫలితాలు వస్తాయి,ఫిర్యాదు సమయంలో దర్యాప్తు అధికారులకు సమర్పించాల్సిన ఆధారాలు ఏమిటి వాటిని ఎలా సేకరించాలి,తదితర విషయాలపై ప్రజలను చైతన్య పర్చి వారిని సైబర్ సిటిజన్స్‌గా మార్చడం జరుగుతుందన్నారు. ఈ మధ్య కాలంలో అత్యధికంగా సైబర్ నేరగాళ్ళు డిజిటల్ అరెస్ట్ పేరుతో అధికారులుగా నటిస్తూ నకిలీ ఫోన్ కాల్స్,వీడియో కాల్స్ ద్వారా కస్టమర్లను భయభ్రాంతులకు గురి చేసేవారు,మాదకద్రవ్యాలు, మనీలాండరింగ్ కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు నమ్మించి అమాయకులను మోసం చేస్తున్నారన్నారు.అపరాథ రుసుం




చెల్లించమని బెదిరించి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటున్నారని, మోసపోతున్న అమాయకులు బ్యాంకుకు వచ్చి వారి సేవింగ్స్ అకౌంట్ నుండి ఇతర రాష్ట్రాల కరెంటు అకౌంట్‌కు ట్రాన్స్ఫర్ చేయాలని బ్యాంకు అధికారులను అడిగినప్పుడు అటువంటి సందర్భాలలో బ్యాంకు వారు పోలీసు వారు ఇచ్చిన ప్రశ్నావళిని వారికి వివరించి తదుపరి పూర్తి వివరాలను సేకరించి పోలీసులకు తెలిచేస్తే,ఇటువంటి నేరాలను నిరోధించడాకి అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో బ్యాంకర్ల సహకారం అవసరమన్నారు.ఎవరైనా కస్టమర్స్ ఖంగారుగా వచ్చి అధిక మొత్తంలో ట్రాన్స్‌ఫర్ చేసే సమయంలో వారిని బ్యాంకు మేనేజర్లు ఈ లావాదేవీ వ్యక్తి మీకు వ్యక్తిగతంగా తెలుసా?,డిజిటల్ అ రె స్ట్ పేరుతో డబ్బు బదిలీ చేయమని ఒత్తిడి చేశారా? సిబిఐ, కస్టమ్స్,పోలీస్ పేరుతో వీడియో కాల్ వచ్చిందా? అని వారిని పోలీసను వారు ఇచ్చిన ప్రశ్నావళిలో ప్రశ్నలు అడగాలని సూచించారు. బ్యాంకు సిబ్బంది కూడ అనుమానాస్పద లావాదేవీల గురించి వెంటనే సమాచారం అందించాలని,1930 సైబర్ క్రైం హెల్ప్‌లైన్‌కు కాల్ చేయమని,కస్టమర్‌ను సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయమని కోరాలని, పేర్కొన్నారు. సైబర్ నేరాల నివారణలో భాగంగా త్వరగా విచారణ చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో ఏమైనా సలహాలు ఉంటే తెలియచేయమని, కార్యక్రమంలో బ్యాంకర్లు అందరూ బాగస్వాములు కావాలని, ఎటువంటి చర్యలు తీసుకుంటే ఇటువంటి నేరాలు జరుగకుండా నిరోధించగలమనే విషయంపై నగరంలోని అన్ని బ్యాంకుల అధికారులతో కూలంకుషంగా చర్చించారు.నిన్న జరిగిన ఒక ఎన్ఆర్ఐ మహిళ నకిలీ సైబర్ నేరగాడు ఆమెను భయభ్రాంతులకు గురి చేయడం ద్వారా కోటి 20 లక్షల రూపాయలను ట్రాన్స్‌ఫర్ చేసి మోసపోయిందో తెలియచేసి,భవిష్యత్తులో మరెవ్వరూ ఇలా మోసపోకుండా బ్యాంకు అధికారులందరూ పైన తెలిపిన విధంగా పోలీస్ వారితో సమన్వయంగా ఉంటూ ఇటువంటి సైబర్ నేరాలు జరుగకుండా పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో డిసిపి గౌతమి షాలి,క్రైం డిసిపి తిరుమలేశ్వరరెడ్డి,సైబర్ ఇనస్పెక్టర్లు,బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో ఇండ్ల లబ్దిదారులను ఆదుకోవాలి

జగ్గయ్యపేట, నవంబర్ 16, ప్రభాతవార్త : నిరుపేద కుటుంబాలు, రైతులకు వాటిల్లిన ఇబ్బందులు, నష్టాల నుండి వారిని బయటపడేయాలని, టిడ్కో ఇండ్ల లబ్ధిదారులను



ఆదుకోవాలని, వరదలవల్ల పంటపొలాల్లో వేసిన ఇసుక మేటలు తొలగించాలని జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ కోరారు. శనివారం శాసనసభలో రాజగోపాల్ మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో సంభవించిన భారీ వరా ్షలు, వరదల వలన పాలేరు, మునేరు పొంగిపొర్లటంతో పంటపొలాల్లో ఇసుక మేటలు వేశాయని, ఒండ్రు కొట్టుకుపోయిందని, ఇసుక మేటలు, ఒండ్రు మట్టి తొలగింపు చాలా ఖర్చుతో కూడినది కావటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, వారిని ప్రభుత్వం ఆదుకుంటూ సెంట్రల్ గవర్నమెంట్ ఎంజిఎన్ఆర్ఇజిఎస్‌లో చేర్చి పంటపొలాల్లో నెలకున్న సమస్యలను పరిష్కరింపజేయాలని రాజగోపాల్ విజ్ఞప్తిచేశారు. ఇందుకు మంత్రి స్పందిస్తూ ఇది చక్కనైన పరిష్కారమని సమస్యలను తొలగిస్తామని హామీ ఇచ్చారు. అలాగే టిడ్కో ఇండ్ల లబ్ధిదారులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, గత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం కారణంగా నిధులు మళ్ళించటం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని విచారం వ్యక్తంచేశారు. దీని పరిష్కారంగా ప్రభుత్వం హడ్‌కో (హెచ్‌యుడిసిఓ) ద్వారా బ్యాంక్ ద్వారా లోన్ కట్టివేసి అనంతరం లబ్ధిదారులకు లోన్ నుండి సేకరించే విధంగా చేయాలని లేకుంటే లబ్ధిదారులు చాలా ఇబ్బందులు పడతారని అన్నారు. ఇందుకు మంత్రి నారాయణ సమాధానమిస్తూ శాసన సభ్యులు రాజగోపాల్ చేసిన సూచన ఆమోదయోగ్యంగా ఉందని, దాన్ని అమలుపర్చేందుకు అవసరమైన చర్యలు చేపడతామని అన్నారు.

# జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఎన్ స్వామిదాస్



**ఎ కొండూరు, నవంబరు 16, ప్రభాతవార్త :** సమాజంలోని ఆర్థిక రాజకీయ సామాజిక తదితర అన్ని వర్గాల సమస్యల పరిష్కారం కొరకు నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ సమాజంలో మంచి చెడులను ఎత్తి చూపుతూ ఏ స్వార్థం లేకుండా కత్తిమీద సాములాంటి వృత్తిలో రాణిస్తూ సమాజ శ్రేయస్సు కోరుకునే ఫర్త్ ఎస్టేట్‌గా ఉన్న జర్నలిస్టు మిత్రులకు జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మాజీ ఎమ్మెల్యే వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఇమామ్ మౌజన్లకు 4నెలలుగా గౌరవ వేతనాలు లేక ఇబ్బందులు

**ఎ కొండూరు, నవంబరు 16, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కొత్తగా ఏర్పడని కూటమి ప్రభుత్వంలో సుమారు 4 నెలలుగా గౌరవ వేతనం మంజూరు లేక వివిధ మస్జీద్‌లతో పనిచేస్తేన్న ఇమామ్ మౌజన్‌ల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఇమామ్‌లకు నెలకు రూ.5వేలు, మౌజన్లకు రూ.3వేలు వేతనం చెల్లిస్తుండగా ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఇమామ్‌కు నెలకు రూ.10వేలు, మౌజన్‌కు నెలకు రూ.5వేలకు గౌరవ వేతనాన్ని పెంచి ఆధ్యాత్మిక ధార్మిక సేవలకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చి వారి కుటుంబాల పోషణకు ఎంతో దోహదకారిగా మారింది. కాని తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ 4 నెలల నుండి ఇమామ్, మౌజన్‌ల గౌరవ వేతనం మంజూరు ఊసే ఎత్తకపోవడం పట్ల ఇమామ్ మౌజన్ల కుటుంబాలు తీవ్ర నిరాశ నిశ్పృహలకు లోనవుతున్నారు. ఇకనైనా వివిధ మస్జీద్‌లో ఎన్‌టిఆర్ జిల్లాలో పనిచేస్తూ ఆధ్యాత్మిక ధార్మిక సేవలందిస్తూ తమ జీవితాలను ఆధ్యాత్మిక ధార్మిక రంగంలో ధారపోస్తున్న వీరికి వెంటనే బడ్జెట్ కేటాయింపుల్లో ప్రకటించిన వేతనాలను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని ఇమామ్ మౌజన్‌ల కుటుంబాలు ముస్లీం మత పెద్దలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సిఓపిడి ని ముందుగా గుర్తిస్తే సమస్యల నివారణ

**విజయవాడ, నవంబర్ 16, ప్రభాత'వార్త' :** సిపిఓడి ని ముందుగా గుర్తిస్తే ముందుముందు రాబోయే మరిన్ని సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని విజయవాడకు చెందిన కన్సల్టెంట్ పల్మోనాలజిస్ట్ డా ఎంఎస్ గోపాలకృష్ణ వెల్లడించారు. వరల్డ్ సిఓపిడి డే 2024 సందర్భంగా ఆరోగ్య నిపుణులు లంగ్‌హెల్త్ ఆరోగ్యంగా వుందనే విషయం తెలుసుకోవడం ముఖ్యమన్నారు. డా గుత్తా లోకేష్ మాట్లాడుతూ సిఓపిడి కి బ్రోంకోడైలేటర్ ఇన్హెలర్లు వాడడం ముఖ్యమన్నారు. కొంతమంది పేషంట్లకు నెబ్యూలైజ్డ్ చికిత్స ఇవ్వొచ్చన్నారు. అవగాహనతోనే పేషంట్లకు సరైన చికిత్స అందించవచ్చన్నారు.

# శివ పంచాయిత క్షేత్ర పునర్నిర్మాణానికి రూ.2 లక్షల అందజేత

**జగ్గయ్యపేట, నవంబర్ 16, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలోని పాలేటి ఒడ్డున గల ప్రాచీన శివ పంచాయిత క్షేత్ర (మఠం శివాలయం) పునర్నిర్మాణానికి భక్తులు రూ.2 లక్షల 16 రూపాయలను



వితరణగా ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. భక్తులు దేవరశెట్టి శ్రీనివాసరావు, వారి కుటుంబ సభ్యులు కమిటీకి చెక్కు రూపంగా రూ.2,00,016లు సమర్పించారు. ఈసందర్భంగా కమిటి ప్రతినిధులు వీరికి కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడల్లో ఓవరాల్ చాంపియన్‌షిప్ కృష్ణారావుపాలెం గురుకులం

**ఎ కొండూరు, నవంబరు 16, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (ఎపిఎస్‌డబ్లుఆర్ఇఐ) ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాలు జోన్-2 బాలుర విద్యాలయాల క్రీడలు



ఈ నెల 14 15 16 తేదీల్లో ఘనంగా ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ క్రీడలను ఈ నెల 14న తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఎంతో ఆర్బాటంగా అట్టహాసంగా ప్రారంభించారు.

# నామినేటెడ్ పదవుల కేటాయింపులో మైనార్టీలకు తీవ్ర నిరాశ

**అమరావతి, నవంబరు 16, ప్రభాతవార్త :** తెలుగుదేశం ప్రభుత్వం అధికారం కోల్పోయిన సమయంలో అనేక కష్ట నష్టాలకు గురై జండాలు మోసి అధికారంలోకి తెచ్చిన నిజమైన కార్యకర్తలకు నాయకులకు ముఖ్యంగా మైనార్టీలకు నామినేటెడ్ పదవుల కేటాయింపులో తీరని అన్యాయం జరిగిందని మైనార్టీ వర్గాలు తీవ్ర నిరాశ నిస్పృహలో ఉన్నారు. వైసిపి ప్రభుత్వంలో పనిచేసిన జంప్ జిలానీలకు అధిక ప్రాధాన్యతనిచ్చి జెండా మోసిన నిజమైన కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వకుండా ధన ప్రభావం ఉన్న నాయకులకు నామినేటెడ్ పదవులు కట్టబెట్టడం వల్ల నిజమైన తెదేపా కార్యకర్తలు హై కమాండ్ వైఖరిని తప్పుబడుతున్నారు. ముఖ్యంగా ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మైలవరం నియోజక వర్గాలతో పాటు విజయవాడలోని నియోజక వర్గాలు ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గాల్లో కార్యకర్తలు ఛోటా నాయకులను విస్మరించి గత ప్రభుత్వంలో పనిచేసిన వారికి పదవులు కట్టబెట్టడం వల్ల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభావం అధికార తెదేపాపై తీవ్ర ప్రతికూల ప్రభావం అధికార తెదేపాపై తీవ్ర ప్రతికూల ప్రబావం పనిచేసిన వారికి పదవులు కట్టబెట్టడం వల్ల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభావం అధికార తెదేపాపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని పలువురు మైనార్టీలు భావిస్తున్నారు. ఇకనైనా ఇంకా మిగిలిన నామినేటెడ్ పదవుల కేటాయింపులో మైనార్టీ వర్గాలను కేవలం ఓట్ల బ్యాంక్‌గా వినియోగించుకున్నారనే అపప్రద రాకుండా తగిన న్యాయం చేసి ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించాలని పలువురు మైనార్టీ వర్గాల ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు




**తిరువూరు, నవంబరు 16, ప్రభాతవార్త :** జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఎపియుడ బ్ల్యుజె, ఐజెయు పిలుపు మేరకు తిరువూరులోని శ్రీ భగవాన్ మహర్షి ఆశ్రమం అమ్మ ఆశ్రమం దివ్యాంగులు వృద్ధులు అనాధలకు ఆహార వితరణ గావించారు. కార్యక్రమంలో ఎపియుడబ్లుజె స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఖాజా మొహిద్దీన్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎండి అసదుల్లా సీనియర్ జర్నలిస్ట్ బలుసుపాటి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షుడు బద్రి, ప్రధాన కార్యదర్శి విజయ్, గౌరవ అధ్యక్షుడు షేక్ సైదులు ఎండి గౌస్ సంధాని పాల్గొన్నారు.

# ఒలంపిక్స్ 2024 పతక విజేతలకు ఎంజి విండర్స్ బహుమానం

**విజయవాడ, నవంబర్ 16, ప్రభాత'వార్త' :** ఒలింపిక్స్ 2024లో భారతదేశం నుండి ఒలిపిక్ మెడలిస్టులుపాల్గొని జావలిన్‌త్రో, ఫిస్టల్, రైఫిల్‌షూటింగ్, రెస్లింగ్, హాకీ వంటి పలు క్రీడల్లో పతకాలు సాధించిన వారికి కొత్త ఎంజి విండర్స్ కారును బహుమానంగా జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా ప్రతినితులు చండీఘర్‌లో అందించారని సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధికారులు పార్ద్ జిందాల్, రాజీవ్ చాబా, బిజు బలేంద్రన్, గౌరవ్‌గుప్తా, సతీందర్ సింగ్ బజ్వాలతో పాటు పలువురు డీలర్ బాగస్వాములు పాల్గొన్నారన్నారు. విశాలమైన ఏరోడైనమిక్ డిజైన్‌తో, స్మార్ట్ కనెక్టివిటి, సౌకర్యవంతమైన డ్రైవింగ్ వంటి ఎన్నో ఫీచర్లతో ఈఎలక్ట్రిక్ కారు మొదటి యాజమానికి బ్యాటరీపై జీవితకాలం వారంటి, 3ఏళ్ళ తర్వాత 60శాతం బైబ్యాక్, ఏడాదిపాటు ఉచిత చార్జింగ్ అందిస్తామన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థులకు ఆటల పోటీలు

**జగ్గయ్యపేట, నవంబర్ 16, ప్రభాతవార్త :** కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్ధ గ్రేడ్-1 శాఖ గ్రంథాలయంలో రాష్ట్ర ప్రభుత్వ గ్రంథాలయ సంచాలకుల ఆదేశాలతో కొనసాగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలోని గ్రంథాలయంలో శనివారం విద్యార్థులకు గన్నీ బ్యాగ్ పోటీలు నిర్వహించారు. అలాగే తెలుగు సాహిత్యంలో జాషువా పద్య పరిమళం సాహితీ



సాహిత్య సభను గ్రంథాలయాధికారిణి ఆలేటి ప్రభ నిర్వహించారు. జగ్గయ్యపేట గాంధీ పార్కులో జూనియర్, సీనియర్ విద్యార్థినీ, విద్యార్థులకు ఆటల పోటీలను ఏర్పాటుచేయగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 90 మంది పాల్గొన్నారు. జెడ్‌పిహెచ్ బాలికల హైస్కూలు పిఇటీలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. సాహితీ కార్యక్రమంలో తెలుగు సాహిత్యం జాషువా పద్య పరిమళం అంశంపై కవి, కాలగమనం బత్తుల బ్రహ్మయ్య కవితల భావంతో పద్యరూపంలో వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి ప్రభ, కవులు దోసపాటి నాగేశ్వరరావు, వడ్డే శ్రీను, అద్దంకి సుధాకర్, శ్యామల, మల్లిక, రమేష్, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ, నవంబర్16, ప్రభాతవార్త:** గుంటూరు నందు జరిగిన కార్తీక దిపోత్స వం కార్యక్రమం నందు ప్రభుత్వం చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు శనివారం పాల్గొన్నారు. పవిత్ర కార్తీక



మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన పరమ శివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఈ సందర్భంగా జీ.వీ అన్నారు. నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

## ఎస్సీ,ఎస్టీ పివోఏ యాక్ట్‌పై అవగాహన కలిగి ఉండాలి

**బాపట్ల, నవంబర్16, ప్రభాతవార్త:** ఎస్సీ,ఎస్టీ పివోఏ యాక్ట్‌పై అవగాహన కలిగి ఉండాలని సిఐడి అడిషనల్ డిజి రవిశంకర్ అయన్నార్ అన్నారు. స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సిఐడి ఆర్వో గుంటూరు ఆధ్వర్యంలో




ఎస్టీ,ఎస్సీ పివోఏ యాక్ట్‌పై అవగాహన సదస్సును సిఐడి అడిషనల్ డిజి రవిశంకర్ అయన్నార్ పర్యవేక్షణలో శనివారం నిర్వహించారు. ఈ సదస్సులో రవి శంకర్ అయన్నార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజ పరిస్థితిలో ఎస్సీ,ఎస్టీ పివోఏ యాక్ట్ పై అవగాహన తప్పనిసరిగా ఉండాలని అనంతరం 300మంది విద్యార్ధులకు ఎస్సీ,ఎస్టీ పివోఏ యాక్ట్‌పై టెస్ట్ నిర్వహించి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ పిడి రాజా దేబోరా, చారువాక, సరోజని, విజయ్‌కుమార్, జి రాజారావు, కోటేశ్వరరావు, రాజు. సల్మాన్, ఘూన్సి, యలమంద, వందనం, రోషన్, సిఐడి సిఐ తిరుమలరావు, విక్టర్, విద్యార్ధినిలు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు చిత్రలేఖనం పోటీలు

**ఈపూరు, నవంబర్16, ప్రభాతవార్త:** జాతీయ గ్రంధాలయ వారోత్స వాల్లో భాగంగా ముప్పాళ్ళ శాఖ గ్రంధాలయం నందు విద్యార్ధులకు చి త్రలేఖనం పోటీలు శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి



ముఖ్య అతిథిగా పీఈటి చిరంజీవి హాజరై విద్యార్ధులకు పుస్తక పఠనం ప్రాముఖ్యత గురించి వివరించారు. గ్రంధాలయాలను విదా ్యర్ధులు సద్వినియోగం చేసుకొని మంచి పుస్తక పరిజ్ఞానం పొందాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి నాగలక్ష్మి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్సీ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ : బాపట్ల జిల్లా కలెక్టర్

**బాపట్ల, నవంబర్16, ప్రభాతవార్త:** డిఎస్సీ ఉద్యోగాలకు ప్రభుత్వమే ఉచితంగా శిక్షణ ఇవ్వడం శుభపరిణామమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రభుత్వం మెగా డిఎస్‌సి ప్రకటించనున్న నేపధ్యంలో పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శనివారం ప్రారంభించారు. ప్రారంభ సూచికగా జ్యోతి వెలిగించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా, జ్యోతిరావుపూలే చిత్రపటాలకు పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే 17వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నారన్నారు. జిల్లాకు 700పోస్టు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇందుకోసం ప్రభుత్వమే 220మంది ఎస్సీ,ఎస్టీ,బీసీ అభ్యర్ధులకు ఉచిత శిక్షణ ఇవ్వడానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రావీణ్యం పొందిన వారితో శిక్షణ



ఇస్తున్నట్లు వివరించారు. కష్టపడి చదవండి క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఆయన సూచించారు. పోరాడితే పోయేదేమి లేదు దాస్య శృంకలాలు తప్ప అంటూ కారల్ మార్క్స్ సూక్తులను ఆయన గుర్త చేశారు. మీలోని నైపుణ్యాలకు మెరుగులు దిద్దుకోవాల న్నారు. ఆత్మస్థైర్యంలో ముందుకు సాగాలంటూ స్ఫూర్తి దాయక ప్రసంగం చేశారు. భవిష్యతులో ప్రభుత్వ ఉద్యోగాలు పొందడమే లక్ష్యంగా చదువుకోవాలన్నారు. ఉద్యోగాలు పొంది కుటుంబానికి అండగా ఉండాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకుని ఎదగాలన్నారు. మీ భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఉచిత శిక్షణాలు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. డిఎస్‌సి పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రభుత్వమే ఉచితంగా నాణ్యమైన శిక్షణ ఇస్తుందని జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి జె రాజా దేబోరా అన్నారు. ప్రస్తుత 43మంది అభ్యర్థులకు శిక్షణ ప్రారంభించామన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఎవరైనా శిక్షణ పొందడానికి రావచ్చన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కల్పించే అవకాశాలను అందిపుచ్చుకుని ఉద్యోగాలు పొందాలని బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మన్ ఎస్ రాజశేఖర్ బాబు అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఉచిత శిక్షణ ఇవ్వడం ఎంతో సంతోషదాయకమన్నారు.

## ఈనాం భూముల సమస్యలు పరిష్కరిస్తే 5లక్షల కుటుంబాలకు లబ్ది

### -అసెంబ్లీ సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, నవంబర్16, ప్రభాతవార్త:** రాజులు, జమిందార్ల కాలంనాడు అర్చకులకు, రజకులకు, భజంత్రీలకు, కళాకారులకు ఇచ్చిన సర్వీస్ ఈనాం భూములను 22ఎ,1.సి క్రింద నిషిద్ద జాబితాలో నమోదు చేయడంతో ఆ భూముల యజమానులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని మాజీమంత్రి, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం రాష్ట్ర అసెంబ్లీలో జీరోఅవర్‌లో ప్రత్తిపాటి మాట్లాడుతూ ఈనాం భూముల సమస్య రాష్ట్రమంతటా ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ భూములను నిషిద్ద జాబితాలో చేర్చడం వల్ల రిజిస్ట్రేషన్ కాక, క్రయవిక్రయాలు చేసుకోలేక, బ్యాంకులలో రుణాలు లభించక ఆ భూముల యజమానులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఇలాంటి భూములు ఒక్క చిలకలూరిపేట నియోజకవర్గంలో 1700 ఎకరాల వరకు ఉండగా, రాష్ట్ర వ్యాప్తంగా25వేల ఎకరాల వరకూ ఉన్నాయన్నారు. చట్ట సవరణ ప్రక్రియ పూర్తిచేసి వీటిని నిషిద్ద జాబితా నుంచి తొలగిస్తే దాదాపు 5లక్షల పేద కుటుంబాలకు లబ్ది కలుగుతుందని ప్రత్తిపాటి వివరించారు. 2018లోనే తాను ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఆయన దానిపై స్పందించి ఒక ఆర్డినెన్స్ కూడా జారీ చేయించారని, అయితే ఈ భూములు కేంద్ర, రాష్ట్ర ఉమ్మడి జాబితాలో ఉన్నందున చట్ట సవరణ కోసం పంపటం జరిగిందని అన్నారు.



రాష్ట్రపతి ఆమోదం పొంది నప్పటికి తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పెట్టకుండా నిర్లక్ష్యం వహించ డంతో సమస్య ఇలాగే ఉండిపోయిందన్నారు. ప్రతిపక్షంలో ఉండగా ఈ ఈనాం భూములపై మాట్లాడిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత సమస్యలను పట్టించుకోకుండా వదిలేశారని అన్నారు. అసెంబ్లీలో బిల్లు పెట్టకుండా 5లక్షల కుటుంబాలను జగన్ మోసం చేశారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. తదుపరి అసెంబ్లీ సమావేశాలలోనైనా ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా దేవాదాయ శాఖ మంత్రికి ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు.

## జర్నలిజం జర్నలిస్టులు (జర్నలిజం బేసిక్స్) పుస్తకావిష్కరణ

**మంగళగిరి, నవంబర్ 16, ప్రభాతవార్త :** రచయిత సీనియర్ జర్నలిస్టు ఈపూరి రాజారత్నం రచించిన జర్నలిజం-జర్నలిస్టులు (జర్నలిజం బేసిక్స్) ప్రత్యేక పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్‌లో శనివారం రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు



పార్ధసారధి ఆవిష్కరించారు. జాతీయ పత్రికా దినోత్స వాన్ని పురస్కరించుకొని రాష్ట్ర జర్నలిస్టులకు మంత్రి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు రాజారత్నం రచించిన జర్నలిజం జర్నలిస్టులు (జర్నలిజం బేసిక్స్) పుస్తకం తనను ఎంతో ఆకట్టుకుందన్నారు. కొత్తగా జర్నలిజంలోకి ప్రవేశించే యువకులకు ఈ పుస్తకం ఒక దిక్సూచిలా ఉంటుందన్నారు. ప్రభుత్వంలో జరుగుతున్న మంచి చెడులను వివక్షతా రహితంగా ప్రభుత్వానికి తెలియజేయాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు. ఎప్పుడైతే జర్నలిస్టు నిజాయితీ, చిత్తశుద్ధితో ఉంటాడో అప్పుడే ప్రజాస్వామ్యం పది కాలాల పాటు మనగలుగుతుందని వివరించారు. కార్యక్రమంలో జల వనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడును జర్నలిస్టులు ప్రత్యేకంగా కలసి పుస్తకాన్ని అందజేశారు. కార్యక్రమంలో పుస్తక రచయిత సీనియర్ జర్నలిస్టు ఈపూరి రాజారత్నం, జర్నలిస్టులు మెడకాయల మస్తాన్‌రావు, బత్తుల సాంబశివరావు, లోకం చెప్పని నిజం ఎడిటర్ ఎస్.కె.రఫీ, తెలుగుదేశం పార్టీ మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి మల్లవరకు వెంకట్, ఈపూరిస్ టివి18 డైరెక్టర్ డాక్టర్ ఈపూరి శేషగిరి, వినుకొండ నజరేత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర తీరం వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం కొరకు విస్తృతంగా మొక్కలు నాటాలి

**బాపట్ల, నవంబర్16, ప్రభాతవార్త:** సముద్ర తీరం వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం కొరకు విస్తృతంగా మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ జె



వెంకట మురళి అన్నారు. బాపట్ల, చీరాల మండలాలలో జిల్లా కలెక్టర్ శనివారం విస్తృతంగా పర్యటించారు. కార్తీక మాసం సందర్భంగా బాపట్ల సూర్యలంక బీచ్‌ని సందర్శించారు. కార్తీక మాసంలో పర్యాటకులు విస్తృతంగా బీచ్‌కి వస్తున్నందున వసతులను పరిశీలించారు. పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తున్నందున బీచ్ వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచటం జరిగిందన్నారు.. స్నానాలకు ఏర్పాట్లు, స్నానాలు ఆచరించిన తర్వాత దుస్తులు మార్చుకోవడానికి ఏర్పాట్లపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీచ్ వద్ద అనువైన మొక్కలు నాటాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఉపాధి హామి పథకం ద్వారా మొక్కలు నాటి, పర్యాటకులకు మరింత ఆహ్లాదాన్ని పెంచేలా తీర్చిదిద్దాలన్నారు. బీచ్ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. బాపట్ల పరిధిలోని సూర్యలంక వాడరేవు, రామాపురం, పాండురంగాపురం బీచ్‌లు పర్యాటకులను ఆకట్టుకునేలా చేయాలన్నారు. డ్వామా, అటవి శాఖ అధికారులు సంయుక్తంగా ఫైలెట్ కింద 20వేల మొక్కలు నాటాలన్నారు. బీచ్ వద్ద కనీసం 10ఎకరాలలో మొక్కలు నాటడానికి చర్యలు తీసుకోవాలన్నారు. బీచ్‌లో భద్రత ఏర్పాట్లును ఆయన పరిశీలించారు. సముద్ర మత్స్య సంపద విక్రయాలను ఆయన పరిశీలించారు. వసతి సౌకర్యాణపై ఆరా తీశారు. చీరాల వాడరేవును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఆయన వెంట డ్వామా పిడి విజయలక్ష్మీ, అటవీశాఖ అధికారి భీమయ్య, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, తాహాశీల్దార్ గోపికృష్ణ, సలిమా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కోటి దీపోత్సవం

**యడ్లపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామంలోని శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి వారి అలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని



శుక్రవారం రాత్రి కోటి దీపోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఒక్కరూ దేవాలయానికి విచ్చేసి వివిధ రకాల స్వామివార్ల అకృతులలో ప్రమిదలను ఏర్పాటుచేసిన వత్తులువేసి వాటి నిండా నూనె వేసి దీపాలను వెలిగించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, అలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

## బాలికలు విద్యాభివృద్ధి సాధించాలి

**గుంటూరు విద్య, నవంబర్ 16, ప్రభాతవార్త :** నగర పాలక సంస్థ వెంగళరావు నగర్ బాలికోన్నత పాఠశాల్లో బాలల దినోత్స వం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా గుంటూరు ఈస్ట్ ఎంఈవో జ్యోతికిరణ్, వాసవి క్లబ్ గుంటూరుప్రెసిడెంట్ నగేష్‌కుమార్, వాసవి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికల విద్యపట్ల ఏ దేశము శ్రద్ద చూపిస్తుందో ఆ దేశం గణనీయంగా అభివృద్ధి చెందుతుందని ఎంఈవో



జ్యోతికిరణ్ తెలియజేశారు. బాలల దినోత్స వం రోజు బాలలందరి పుట్టనరోజు కనుక ఈ పుట్టినరోజుకు కారణమైన చాచా నెహ్రు జీవితం నుంచి అనేక గొప్ప విషయాలు అభ్యసించి వాటి ప్రకారం జీవించాలని ఉన్నత స్థానాలకు వెళ్ళాలని తెలియజేశారు. తన తల్లి పట్టుదల వారి కుటుంబంలోని అందరి పిల్లలు గెజిటెడ్ ఆఫీసర్స్ అయ్యేలాగున తయారు చేసిందని తన జీవిత విశేషాలుతెలియజేస్తూ విద్యార్థులకు మంచి మార్గ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో సుమారు రూ.10వేల విలువైన బహుమతులను గుంటూరు వాసవి క్లబ్ వారు క్రీడల్లో, చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుకరించారు. కార్యక్రమంలో విద్యాకమిటీ సభ్యులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 18న కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవం

**చిలకలూరిపేట, నవంబర్16, ప్రభాతవార్త:** చిలకలూరిపేట నియోజకవర్గ కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో ఈనెల 18వతేది సోమవారం ఉదయం 9గంటలకు బొప్పూడి జాతీయ రహదారి ప్రక్కన ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి కళ్యాణమండపంలో కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాకతీయ సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులుపోట్రు పూర్ణచంద్రరావు, దండా గోపిలు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పాల్గొంటారని వివరించారు. అదేవిధంగా గౌరవ అతిధులుగా శ్రీశైలం కమ్మవారి ఆన్నదాన సత్రం అధ్యక్షులుగా తేళ్లసుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ కాకతీయ సేవా సమాఖ్య అధ్యక్షులు వెలగపూడి గోపాలకృష్ణ ప్రసాద్, కాకతీయ సేవాసమాఖ్య కార్యనిర్వాహక అధ్యక్షులు మురకొండ బోసుబాబు, ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకట్రావు, ఉపాధ్యక్షులు ముత్తవరపు సురేష్‌బాబు, కార్యదర్శి వెలగా కోటేశ్వరరావు, లీగల్ విభాగం కార్యదర్శి నలబోతు రామకోటేశ్వరరావు, గుంటూరు కమ్మజన సేవాసమితి అధ్యక్షులు సామినేని కోటేశ్వరరావు, శ్రీశైలం కమ్మువారి ఆన్నదాన సత్రం కోశాధికారి ముత్తినేని వెంకటేశ్వర్లు, కాకతీయ సేవాసమితికి భూరి స్థలం దానం ఇచ్చిన దాత గుంటు మస్తానయ్యలు పాల్గొంటారని వారు వివరించారు. కావున నియోజకవర్గంలో ఉన్న కమ్మ సోదర, సోదరీమణులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా వారు కోరారు.

## ఉద్యమ పితామహుల కృషి ఫలితం గ్రంథాలయాలు

**యడ్లపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త :** గ్రంధాలయాల ఏర్పాటుకు ఎందరో మహానుభావుల



ఉద్యమ ఫలితంగా ఏర్పాటు అయ్యాయని, వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, గ్రంధాలయ ఉద్యమం అంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా కోస్తా అంధ్రాలో ప్రారంభమైనదని, తదుపరి అంధ్రప్రదేశ్ గ్రంధాలయ ఉద్యమ పితామహులు ఎందరో ఉన్నారని విశ్రాంత రెవెన్యూ కార్యదర్శి నున్న హనుమంతరావు పేర్కొన్నారు. యడ్లపాడు జాతీయ 57 గ్రంధాలయ వారోత్స వాలలో భాగంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో అయన పాల్గొని ప్రసంగించారు. తొలుత గ్రంధాలయ ఉద్యమకారులు అయ్యంకి వెంకట రమణ, పాతూరి నాగభూషణం, ఎస్అర్ రంగనాధన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ ప్రతి గ్రామానికి తిరిగి గ్రంధాలయాల స్థాపనకు కృషిచేసిన వ్యక్తి అయ్యంకి వెంకటరమణయ్య అని, జాతీయ భావాలను ప్రజలలోకి తీసుకొని పోయిన వ్యక్తి పాతూరి నాగభూషణం అని, ఉద్యమకారులతో కలసి గ్రంధాలయ స్థాపనకు కృషిచేసిన వారు ఎస్అర్ రంగనాధన్ అని తెలిపారు. తదుపరి ముత్తవరపు సాంబయ్య విద్యార్ధులకు మారకద్రవ్యాల వల్ల కలిగే ప్రభావాలను తెలిపారు. కార్యక్రమంలో గ్రంధాలయాధికారిణి సిహెచ్ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉండవల్లిని కలిసిన "మేడ్" నాయకులు

**గుంటూరు కల్చరల్, నవంబర్ 16, ప్రభాతవార్త :** మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవిని కలసి అభినందనలు తెలిపిన మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత్ ఎంప్లాయిస్ ఏపి "మేడ్" నాయకత్వం. ఈ సందర్భంగా మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ మాదిగల ఆరోగ్య విద్య విషయాల్లో ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వారి అభ్యున్నతి కి కృషిచేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఆ కృషిలో మాదిగ ఉద్యోగులుగా మా వంతు సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్లు కంభంపాటి శిరీష, వాసం మునియ్య మేడ్ నాయకులు మంద సంగీతరావు, పేరకలపూడి రమేష్, రావెలా నల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికతో గ్రామాల అభివృద్ధి

**దుర్గి, నవంబర్ 16, ప్రభాతవార్త :** ముందస్తు ప్రణాళికతో గ్రామాల అభివృద్ధి చేపట్టాలని మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతాసాయిశంకర్ అన్నారు. శనివారం మండల ప్రజాపరిషత్ కార్యలయంలో గ్రామాల అభివృద్ధిపై పంచాయితీ కార్యదర్శులకు, గ్రామ సర్పంచులకు మండల స్థాయి




అధికారులకు, వివోలకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 2025-26 సంవత్సరానికి వచ్చే నిధులను ఏలా ఉపయోగించుకోవాలో అంశంపై ముందస్తు ప్రణాళిక అవసరమన్నారు. గ్రామ పంచాయితీల్లో నిధుల లభ్యతను బట్టి ఏ సమస్యకు ప్రాధాన్యత ఇవ్వాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఖర్చు చేయాలన్నారు. నిధులు ఏలా సమకూర్చుకోవాలో తదితర అంశాలపై ప్రణాళిక అవసరమన్నారు. ప్రణాళిక ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద, ఎంపిడిఒ శివ ప్రసాద్, ఈఒపిఆర్‌డి సత్య ప్రసాద్, పలు గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు వైద్యపరీక్షలు

**దుర్గి, నవంబర్ 16, ప్రభాతవార్త :** దుర్గి కస్తూరిబా బాలికల పాఠశాల విద్యార్థులకు



శనివారం వైద్య పరీక్షలునిర్వహించారు. రాష్ట్రీ బాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా స్థానిక పిహెచ్‌సి ఆధ్వర్యంలో వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా కార్యక్రమ యొక్క ఉద్దేశాన్ని వివరిస్తూ ప్రభుత్వం రాష్ట్రీ బాల ఆరోగ్య కార్యక్రమాన్ని చేపట్టిందని 2025 ఏప్రిల్ వరకు కొనసాగిస్తుందన్నారు. 6 నెలల నుండి 5 సంవత్సరాలలోపు అంగన్‌వాడి, 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు పాఠశాల విద్యార్థులకు ప్రతి గురు, శనివారాల్లో వైద్యపరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. గురువారం మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాల విద్యార్థులకు శనివారం ఉదయం 10 గంటల 12 గంటల వరకు అంగన్‌వాడి కేంద్రాల్లోని పిల్లలకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పాఠశాల విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించటం జరుగుతుందని డాక్టర్ సైదులు తెలిపారు. పిహెచ్‌సి పరిధిలోని 4,277 మంది విద్యార్థులను గుర్తించటం జరిగిందన్నారు. పిల్లల్లోని పుట్టుకతో లోపాలు, పౌష్టిక లోపాలు, చిన్న పిల్లలకు సంక్రమించే రోగాలు, శారీరక, మానసిక, అంగవైకల్యం లక్షణాలను గుర్తింపు, కౌమర దశలో సంక్రమించే వ్యాదులను గుర్తించి వైద్యసేవలు అందించటం జరుగుతుందన్నారు. వైద్యశిబిరాని మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతా సాయిశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యాలపై నిర్లక్ష్యం వహిస్తే పెద్ద సమస్యకు దారితీసుందని, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు, హెల్త్ విజిటర్ వై.లలితకుమారి, హెల్త్ సూపర్‌వైజర్ వాగ్యానాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుల జ్యోతి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## భౌతిక శాస్త్రవిభాగంలో డేనియెల్‌కు పిహెచ్‌డి ప్రధానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబర్ 16, ప్రభాతవార్త :** వర్సిటీలోని భౌతికశాస్త్ర విభాగంలో పరిశోధన చేసినందుకు కొదమల డేనియల్ కు పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్‌కోర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు. స్ట్రక్చరల్ అండ్ మార్ఫలాజికల్ అండ్ ల్యూమినిసెన్స్ స్టడిస్ ఆఫ్ మెగ్నిషియం జింక్ ఫాస్పేట్ నానో పౌడర్ దోప్డ్ విత్ ప్రసోడియం, సమేరియం, యూరోపియం టెర్బియం ఆయాన్స్ ఫర్ ఆప్టికల్ డివైసెస్ అనే అంశంపై పరిశోధన చేశారు. డేనియల్ కు పర్యవేక్షకులుగా ప్రొఫెసర్ సంధ్యకోల్ వ్యవహరించారు. డేనియల్ డాక్టర్ శ్యామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో భౌతికశాస్త్రం అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్నారు.

## నారా రామ్మూర్తినాయుడు మృతి బాధాకరం : శాసనసభ్యుడు యరపతినేని

**గురజాల, నవంబరు 16 ప్రభాతవార్తః** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు నారా రామ్మూర్తి మృతి ఎంతో బాధాకరమని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. రామ్మూర్తి మరణం పట్ల శనివారం ఆయన తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఉమ్మడి చితూరు జిల్లా రాజకీయాల్లో ఆరుదైన వ్యక్తి రామ్మూర్తినాయుడు అని కొనియాడారు. చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉమ్మడి ఏపీ అసెంబ్లీలో తనదైన ముద్ర వేశారన్నారు. 1994లో రామ్మూర్తి నాయుడు విజయం చంద్రగిరి అభివృద్ధికి మేలి మలుపు అన్నారు. వెనుకబాటు, హింసకు కేంద్రంగా ఉన్న చోట మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారన్నారు. రాజకీయాల్లో స్వల్ప కాలంలోనే తన ప్రత్యేకత చాటుకున్నారన్నారు. సొంత ప్రయోజనాల కంటే కార్యకర్తల సంక్షేమం, పార్టీ బలోపేతమే రామ్మూర్తి నాయుడు లక్ష్యమని ఎమ్మెల్యే యరపతినేని బావోద్వేగంతో ప్రశంసల జల్లు కురిపించారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్మూలన

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబర్ 16, ప్రభాతవార్త :** వర్సిటీలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విసి ఆచార్య గంగాధరరావు ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లను అభినందించారు. వాలంటీర్లు చదువుతో పాటు వ్యక్తిగత క్రమశిక్షణ, పరిసరాల పరిశుభ్రత



జీవన విధానంలో ఒక భాగం కావాలని సూచించారు. విశ్వవిద్యాలయాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చి దిద్దాలని అందుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రత్యేకపాత్ర పోషించాలని కోరారు. ఈ ప్లాస్టిక్ రహిత డ్రైవ్‌లో సైన్స్, ఫార్మసీ కళాశాలల నుంచి 150మంది వాలంటీర్లు వర్సిటీలో ప్రధానరోడ్ల పక్కన, ప్రధాన కార్యాలయాల పక్కన ఉన్న ప్లాస్టిక్ తొలగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వి.దివ్యతేజోమూర్తి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డి.శ్రీనివాసరావు, కె.సృజన, ఎన్ఎస్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అవగాహనలో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, నవంబర్ 16, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా గత 15సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో భాగంగా ఈవారం ఊపిరితిత్తులు, సీజనల్ వ్యాధులపై సభ నిర్వహిస్తుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. నవంబర్ 17 ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభకు ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ డి.ఎస్.ఎస్.వి.శ్రీదేవి ప్రధాన వక్తగా పాల్గొంటారన్నారు.

## నారా రామ్మూర్తినాయుడు మరణం బాధాకరం : మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, నవంబర్16, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు, మాజీ శాసనసభ్యుడు నారా రామ్మూర్తినాయుడి మరణం బాధాకరమని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్దిస్తూ వారి కుటుంబసభ్యులను మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు.



## గ్రంథాలయంలో పోటీలు



**దుర్గి, నవంబర్ 16, ప్రభాతవార్త :** గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా దుర్గి గ్రంథాలయంలో పాఠశాల విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి పులిబండ్ల వేణుగోపి అధ్యక్షతన జరిగిన పోటీలలో జూనియర్‌విభాగంలో విద్యార్థులకు గ్రంథాలయ ఆవశ్యత, సీనియర్ విభాగంలోని విద్యార్థులకు సమాజంపై సోషల్‌మీడియా ప్రభావం అంశంపై పోటీలు నిర్వహించారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయులు పి.లక్ష్మీనారాయణ, షేక్ అబ్బాస్‌లు వ్యవహరించారు.

## మాలదారుల సద్దికి ఎమ్మెల్యే యరపతినేని సాయం

**గురజాల, నవంబరు 16 ప్రభాతవార్త:** కార్తీక మాసంను పురస్కరించుకొని మాలదారుల సద్ది ఏర్పాటుకు గురజాల ఎమ్మెల్యే యరపతినేని తన వంతు సాయం చేశారు. పట్టణంలోని వాగ్దేవి కళాశాల పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన షెడ్డులో మాలదారుల సద్ది కోసం రూ. 2.70 లక్షలను అందించారు. రోజుకు రూ. 30 వేల చొప్పున 9 రోజులపాటు సద్ది ఖర్చు కింద రూ. 2.70 లక్షలను అందించి మాలదారుల మన్ననలు పొందారు. సద్ది కార్యక్రమాన్ని తానే స్వయంగా ప్రారంభించి మాలదారులకు సద్ది వడ్డించారు. ఆధ్యాత్మిక ఆదరణకు అండగా నిలవడంలో ఎమ్మెల్యే యరపతినేని ముందుంటారని నియోజకవర్గ ప్రజలు ప్రశంసిస్తున్నారు. మున్ముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే యరపతినేనిని ఆశీర్వదిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు గోవర్ధన్, శరమాల హనుమంతురావు, కందిమళ్ల శ్రీనివాసరావు, సీహెచ్ సుబ్బారావు, సూరి, ఆత్మకూరు వెంకట పుల్లారావు, మాలదారులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనంను పరిశీలించిన ఎంపిడివో



**కర్లపాలెం, నవంబర్16, ప్రభాతవార్త:** కర్లపాలెం ప్రాధమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాలలను ఎంపిడివో శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలసి ఆయన భోజనం చేశారు. మెను ప్రకారం జరుగుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అందరూ కృషి చేయాలని విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, ఈ పోలీసురావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల వ్యాసరచన పోటీలు



**బాపట్ల, నవంబర్16, ప్రభాతవార్త:** బాపట్ల శాఖా గ్రంధాలయం నందు 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ స్కూల్స్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రంధాలయ అధికారి శివాజీ గణేషన్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్స్ ఉపాధ్యాయులు మరియు గ్రందాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రచయితల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ మల్లికార్జున, ఖాన్ పాల్గొన్నారు.

## కబ్జాచేస్తే ఇక కటకటాలే : జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట, నవంబర్16, ప్రభాతవార్త:** ల్యాండ్ మాఫియాను ఉక్కుపాదంతో అణిచివేసేందుకు కూటమి ప్రభుత్వం పకడ్బంది చట్టాన్ని తెచ్చిందని, ఇది సామాన్యుల ఆస్తులకు రక్షణ కవచంగా ఈ చట్టం ఉండనున్నదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూఆర్దబలం, అంగబలంతో రెచ్చిపోయిన ల్యాండ్ మాఫియా కట్టడే లక్ష్యంగా నూతన ఆక్రమణల నిషేదిత చట్టాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందని వెల్లడించారు. జనసేన ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులలో 80శాతం పిర్యాదులు ఆస్తుల ఆక్రమణలపైనే వచ్చాయని ఆయన గుర్తుచేశారు. వైసిపి ప్రభుత్వ హయంలో ఇష్టారీతిన భూకబ్జాలతో ప్రజా, ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టారని వివరించారు. ల్యాండ్ మాఫియా, పోలీసులు చేతులు కలిపి భూకబ్జాలను తెలివిగా సివిల్ వివాదం అంటే ఉన్నతాధికారులను, చివరకు చట్టాన్ని సైతం తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసి కోట్ల ఖరీదైన అమాయకుల భూములను అప్పనంగా కొట్టేసిన ఉదంతాలెన్నో తమకు అందిన పిర్యాదులలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ, అసైన్డ్ భూములు, చుక్కల భూములవంటివి మాత్రం సైతం తమ మాయాజాలంతో చేతులు మార్చుకున్నారని గుర్తుచేశారు. చట్టం ప్రకారం ఏ వివిదమైనా 6నెలలలో విచారణ పూర్తిచేసి తీర్పు వెలువరించాల్సి ఉంటుందన్నారు. ఇంతకుముందు మాదిరిగా కేసు కొట్టివేయడం కాదు, భూమి ఆక్రమించినట్లు తేలితే నిందితునిపై కఠిన చర్యలు ఉండనున్నాయని తెలిపారు. నిందుతుడికి కనీసం 10నుంచి 14 ఏళ్లకు తక్కువ కాకుండా జైలు శిక్ష విధించనున్నారని, ఆక్రమించిన భూమి విలువతోపాటు మూడు రెట్లు వరకు నిందితుడినుంచి నష్టపరిహారం వసూలు చేయనున్నారని పేర్కొన్నారు. సామాన్యుల ఆస్తుల పరిరక్షణకు కొత్త చట్టం దోహదపడుతుందని బాలాజీ తెలిపారు.

## నాదెండ్ల శ్రీమూలస్థానేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక పూజలు



నాదెండ్ల, నవంబర్16, ప్రభాతవార్త: మండలంలోని నాదెండ్ల గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా గ్రామంలో వేంచేసియున్న సుప్రసిద్ధ శ్రీ మూలస్థానేశ్వరస్వామి దేవస్థానం వద్దఆ గ్రామంతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు చెందిన భక్తులు వేలాదిగా పాల్గొని అఖండాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు.

## చిన్ననాటి మిత్రుల ఆత్మీయ కలయిక

**విజయపురిసౌత్, నవంబరు 16 ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన 1983-84 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళకం శనివారం పండుగలా జరిగింది. ఆనాటి మిత్రులను కలుసుకున్న వారు భావోద్వేగానికి గురయ్యారు. ఈ వేడుకకు చాలా దూర ప్రాంతాల నుంచి 40 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులను చూసి ఆనంద భాష్పాలతో భావోద్వేగానికి లోనై




ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ కలయిక మా మనసులకు కొత్త అనుభూతిని పంచిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఒకరినొకరు ఫోన్ నంబర్లు, చిరునామాలు ఇచ్చుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఎక్కడెక్కడో స్థిరపడిన 50 మందికిపైగా మిత్రులు ఒక దగ్గరకు చేరి గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. అనంతరంర పదో తరగతి పూర్వ విద్యార్థులు వాటర్ ట్యాంకును వారి గురువులైన బేగ్, దేవరపల్లి ప్రభుదాసుచే ప్రారంభించారు. కిచెన్ గార్డెన్‌ను కూడా ప్రారంభించారు. పూర్వ విద్యార్థులందరికీ అందరివాడుగా చాంద్‌పాషా ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. ఈ కార్యక్రమంలో రత్నకుమారి, జ్ఞానకుమార్, శ్రీనివాసరావు, షేక్ చాంద్‌పాషా, వై.శ్రీనివాసరావు, బాలునాయక్, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీలో అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు: డ్వామా పీడీ సిద్ధలింగయ్య



**మాచర్ల, నవంబరు 16 ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని డ్వామా పీడీ సిద్ధలింగయ్య అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం జరిగిన సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పని ప్రదేశాల్లో మౌలిక వసతులైన ఆగునీరు, ప్రథమ చికిత్స, నీడ ఏర్పాటు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనికి రానికి వారికి హాజరు వేసినట్లుగా గుర్తించినట్లు తెలిపారు. చనిపోయిన వారి పేర్ల మీద చెల్లింపులు జరిగాయన్నారు. వేలిముద్రలు, సంతకాలు లేకుండానే ఎలా చెల్లింపులు చేశారని ఫీల్డ్ అసిస్టెంట్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పనిదినాలకు, రిజిస్టర్‌లో, ఎంబుక్‌లో వివరాలు సరిగా లేవన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఒకేఇంట్లో రెండు జాబ్‌కార్డులను మంజూరు చేసి, చెల్లింపులు చేశారన్నారు. అవకతవకలకు పాల్పడిన ఎఫ్ఏలపై చర్యలు తీసుకుంటామన్నారు. అధికారుల పర్యవేక్షణా లోపంతో సిబ్బంది అవినీతికి పాల్పడ్డారన్నారు. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగానికి పాల్పడిన ఉద్యోగుల నుంచి త్వరలో రికవరీలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఫణికుమార్‌నాయక్, ఎస్ఆర్‌పీ రాజు, ఏపీడీ కొరటా మల్లికార్జునరావు, ఏపీఓ నాగశ్రీనివాసరావు, సామాజిక తనిఖీ బృందాలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రజలు పాల్గొన్నారు.

## స్వర్ణపురి పట్టణ పురవీధుల్లో దేవదేవుని గ్రామోత్సవం



**పొన్నూరు, నవంబర్ 16, ప్రభాతవార్త:** గోవిందా.... గోవిందా. ఏడుకొండల వాడా....వెంకటరమణ... .గోవిందా.... ఆపదమొక్కులవాడా....వెంకటరమణ గోవిందా...అనాథరక్షకా.... భక్తుల నినాదాలతో స్వర్ణపురి పట్టణ పురవీధులు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. స్థానిక శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మాతి శ్రీ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసిన అనంతరం శనివారం పెద్ద ఎత్తున గ్రామోత్సవం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపైకి గరుత్మంతుని వేంచేపుచేసి, గరుడుని వీపుపై లక్ష్మీపద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారిని వేంచేపుచేశారు. గ్రామోత్సవంలో కోలాటాలు, చెక్క భజనలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నాదస్వర విద్వాన్ కొమ్మూరి బాల సుబ్రహ్మణ్యం బృందంచే నాదస్వర కచేరి జరిగింది. గ్రామోత్సవంలో నాదస్వర మేళం ఆకర్షణగా నిలిచింది. భక్తులకు పెద్ద ఎత్తున తీర్థ ప్రసాదాల వినియోగం జరిగింది. కలపాల విజయలక్ష్మి బృందంచే నిర్వహించిన కోలాట ప్రదర్శన ఆహుతులను విశేషంగా ఆకట్టుకొంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ధర్మకర్తల మండలి ఛైర్మన్ కోట రవిశంకర్, కార్యదర్శి కొల్లిపర రమేష్‌బాబు నేతృత్వంలో సభ్యులు ఆలపాటి నాగరాజు, అన్నవరపు నాగ వెంకటకృష్ణారావు, భాస్కరుని ధనుంజయరావు, చీదెళ్ళ శ్రీనివాసమూర్తి, యామా రామమోహనరావు, కొత్తమాసు సుబ్బారావు, చీమకుర్తి లక్ష్మీనరసింహప్రభాకర్, రాచపూడి వెంకటేశ్వర్లు, పొన్నూరు శ్రీనివాసరావు తవ్వా రాధాకృష్ణమూర్తి బాల నాగ సుబ్రహ్మణ్యం తదితరులు ఏర్పాట్లు చేశారు.

## కార్యకర్తల మనోభావాలను దెబ్బతీయెద్దు : తెదేపా మాజీ కౌన్సిలర్లు



పొన్నూరు, నవంబర్ 16, ప్రభాతవార్త: టిడిపి అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన నాయకుడు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అని, ఆయనకు సముచిత స్థానం కల్పించకుండా కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసేవిధంగా పార్టీ అధిష్టానం వ్యవహరించడం సరికాదని టిడిపి మాజీ కౌన్సిలర్లు ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం వారు విలేకర్లతో మాట్లాడారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతోపాటు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సమస్యలను పరిష్కరించి ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అని చెప్పారు. వైకాపా ప్రభుత్వంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారని, కార్యకర్తల్లో మనో ధైర్యాన్ని నింపి క్యాడర్‌ను చెక్కు చెదరకుండా చేయడంలో నరేంద్రకుమార్ ముందువరుసలో ఉన్నారన్నారు. రాష్ట్రంలోనే సీనియర్ అయిన నరేంద్రకుమార్‌కు పార్టీలో సముచితస్థానం కల్పించకపోవడం కార్యకర్తల మనోభావాలను దెబ్బతీయడమేన న్నారు. తామంతా పార్టీ క్రమశిక్షణకు లోబడి ఆందోళన చేస్తున్నామన్నారు. వైకాపా ప్రభుత్వంపై పోరాటంలో అక్రమ కేసులకు గురైన వ్యక్తి కూడా నరేంద్రకుమార్ అని చెప్పారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు ఆలోచించి నిత్యం ప్రజల్లో ఉండే నరేంద్ర కుమార్‌కు సముచిత స్థానం కల్పించాలని నాయకులు, మాజీ కౌన్సిలర్లు కోరుతున్నారు. సమావేశంలో ఆకుల సాంబశివరావు, అలపర్తి చంద్రమోహన్, యరసాని శ్రీరామమూర్తి, శెట్టి లింగేశ్వరరావు, ఎద్దు సోంబాబు, టి.లక్ష్మీ నారాయణచౌదరి, షేక్ సిలార్‌బాషా, మహమ్మద్ గౌస్, షేక్ బాజిసాహెబ్, షేక్ జానిబాషా, అనిశెట్టి వీరబాబు, పిన్నమనేని కోటేశ్వరరావు తదితరులున్నారు.

## ప్రజల పక్షాన పోరాడే నాయకుడు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ : బీసి సంఘాల నాయకులు



**పొన్నూరు, నవంబర్ 16, ప్రభాతవార్త:** నిరంతరం ప్రజల పక్షాన పోరాడే నాయకుడు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అని అలాంటి నాయకుడికి పార్టీ అధిష్టానం సముచిత స్థానం కల్పించకపోవడం చాలా బాధాకరమని బీసి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందడం అంటే ప్రజల్లో నరేంద్రకుమార్‌కు ఉన్న విలువను తెలియజేస్తుందన్నారు. నరేంద్రకుమార్‌కు మంత్రి పదవి ఇవ్వకపోవడం బీసి నాయకులు, కార్యకర్తలను మనస్థాపానికి గురిచేసిందన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సంగం డెయిరీని ఆక్రమించుకునేందుకు కుట్ర పన్నితే ఆ కుట్రలను తిప్పికొట్టిన ఘనత నరేంద్రకుమార్‌కే దక్కుతుంద న్నారు. నరేంద్రను రాజకీయంగా ఎదుర్కోలేక నాటి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపినా ఎక్కడా మొక్కవోని ధైర్యంతో కార్యకర్తలకు అండగా నిలిచారన్నారు. ఇంతటి ప్రజాభిమానం చూరగొన్న నరేంద్రకుమార్‌ను పక్కన పెట్టడం నాయకులను, కార్యకర్తలను అవమానించడమేనన్నారు. ఇప్పటికైనా సీఎం చంద్రబాబునాయుడు, పార్టీ పెద్దలు ఆలోచన చేసి సముచిత స్థానం కల్పించాలని బీసి నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బొర్రు రామారావు, బుద్ధా బీరయ్య, తాడిశెట్టి ఏడుకొండలు, యలవర్తి వీరయ్య, నిమ్మకూరి ఉమామహేశ్వరరావు, ఆవుల శివయ్య, బుద్ధా కుటుంబరావు, కొండూరు వెంకటేష్, మిందాల శ్రీను, కఠారి శివయ్య తదితరులున్నారు.

## ఉపాధ్యాయులకు రోటరీ నేషన్ బిల్డర్ అవార్డుల ప్రధానం



**మాచర్ల, నవంబరు 16 ప్రభాతవార్త:** రోటరీ నేషన్ బిల్డర్ అవార్డుల ప్రదానోత్సవం స్థానిక వైభవ్ ఫంక్షన్ హాలులో శనివారం జరిగింది. 2024-25 విద్యా సంవత్సరానికి మాచర్ల రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మాచర్ల, దుర్గి, వెల్దుర్తి మండలాల్లో 25 ఉన్నత పాఠశాలల్లోని ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి అవార్డులను ప్రదానం చేసినట్లు ఎన్‌బీపీ కన్వీనరు జేవీకేవీఎస్ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డా॥ బి.సూర్యప్రసాదరావు మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, బాధ్యతతో కూడుకున్నదని తెలిపారు. ఒత్తిడిలేని నాణ్యమైన, గుణాత్మక విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారానే సాధ్యమవుతుందని, ప్రజలు ఆలోచించాలని అన్నారు. కేసీపీ జీఎం ఎం.వెంకటరమణ మాట్లాడుతూ పిల్లల్లో ర్యాంకుల కన్నా విద్యార్థుల నడవడిక, వినయం, క్లిష్టపరిస్థితులు ఎదుర్కొనే నైపుణ్యాలు, విద్యార్థి సంపూర్ణ మూర్తిమత్వం పెంపొందేలా ఉపాధ్యాయులు కృషి చేయాల న్నారు. రోటరీ డిప్యూటీ గవర్నర్ డా॥ రామ కోటయ్య మాట్లాడుతూ పాఠశాలల మౌలిక వసతులు, విద్యార్థులకు క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తూ క్లబ్ చేస్తున్న కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి, కార్యదర్శి నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి, రోటరీ సభ్యులు చెరుకూరి నరసింహారావు, టి.సత్య ప్రసాదు, ఆలేటి కోటేశ్వరరావు, నాగూర్‌వలి, జి.రామ్మూర్తి, డా॥ దశరత్, పందిరి నరసింహా రావు, మేడం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారీ వ్యవస్థతో చర్మకార వృత్తిదారులు ఆందోళన

**గుంటూరు విద్య, నవంబర్ 16, ప్రభాతవార్త :** చర్మకార వృత్తిలో పెట్టుబడిదారులు యంత్రాలతో ప్రవేశించడం వల్ల వృత్తిదారులు తయారుచేసిన చెప్పులకు గిరాకీ తగ్గిపోయిందని, వృత్తి కుదేలవుతుందని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ అన్నారు. గుంటూరు సిటి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడుతూ చెప్పుల్లాంటి జంతు చర్మసంబంధ వస్తువుల అవసరం పెరిగినప్పటి నుంచి చర్మకార వృత్తి ఆవిర్భవించిందన్నారు. అంతకుముందు చర్మకారులు కర్షకులన్నారు. పూర్వం పల్లెల్లో చర్మకారులు చెప్పులను తయారుచేసి సంతల్లో గ్రామాల్లో అమ్మేవారని, కొనుగోలుదారులు దాన్యం రూపంలోచెల్లించి చెప్పులు కొనేవారన్నారు. పెట్టుబడిదారులు యంత్రాలతో ప్రవేశించడంతో తయారుచేసిన చెప్పులకు గిరాకీ తగ్గిపోయి వృత్తి కుదేలయ్యే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణలోని వనపర్తి జిల్లాకు చెందని పానగల్ మండలంలో ఒకప్పుడు 300నుంచి 400 చర్మకారుల కుటుంబాలు ఉండేవన్నారు. ప్రస్తుతం 60కుటుంబాలు మాత్రమే మిగిలాయన్నారు. ఇటీవల గొర్రెల కాపరులు మాత్రమే చర్మకారులు తయారుచేసిన చెప్పులను కొనుగోలు చేస్తున్నారన్నారు. యువత యంత్రాలతో తయారైన చెప్పులనే ఎక్కువడా వాడుతున్నారని, కుట్టిన చెప్పులు కొనే పరిస్థితి లేక చర్మకారులు పరిస్థితి ఆందోళన కరంగా మారిందన్నారు. ప్రభుత్వం సాంప్రదాయ వృత్తులకు పెద్దపీట వేయాలని, చేతివృత్తుల ఉత్పత్తులపై ప్రజలకు అవగాహన కలిగే విధంగా సదస్సులు నిర్వహించి ఆయా వస్తువులను ప్రమోట్ చేయాల్సిందిగా ఏసుబాబు మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. విలేకరుల సమావేశంలో గుంటూరు టూ టౌన్ అధ్యక్షుడు సురేష్ మాదిగ, గుంటూరు నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ, గుంటూరు పల్నాడు జిల్లాల ఇన్‌చార్జీ మక్కెన ప్రభాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలను నియంత్రించాలి

### -సీపీఎం సీనియర్ నాయకుడు ములకా శివసాంబిరెడ్డి



**కొల్లిపర, నవంబరు 16 ప్రభాతవార్త:** అధిక ధరలను నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీపీఎం సీనియర్ నాయకుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అధిక ధరలను నియంత్రించాలని.. విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ సీపీఎం నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ ఉచిత ఇసుకను సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు .కార్యక్రమంలో సీపీఎం నాయకులు కోటా చంద్రశేఖర్, బత్తుల సుబ్బారావు పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్యాలయంలో ఆధార్ ప్రత్యేక క్యాంపు



**మాచర్ల, నవంబరు 16 ప్రభాతవార్త:** మాచర్ల పురపాలక సంఘ పరిధిలో ఆధార్ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వేణుబాబు శనివారం తెలిపారు. పట్టణంలోని శరిన్‌కాలనీ, అక్బర్ కాలనీ సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆధార్‌లో మార్పులు, చేర్పులు, దిద్దుబాటులు చేసుకునేవారు ఈ ఆధార్ క్యాంపుల ద్వారా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మార్పులు చేసుకోదలచిన విద్యార్థులు, ప్రజలు తగిన పత్రాలు వెంట తెచ్చుకోవాలని సూచించారు.

## నరసరావుపేట అభివృద్ధికి సహకరించాలని కోరిన ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట, నవంబర్ 16 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శనివారం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. ప్రధానంగా చిలకలూరిపేట రోడ్డులోని టిడ్కో ఇళ్ళకు సంబంధించి ఉన్న సమస్యలను అసెంబ్లీ దృష్టికి ఆయన తీసుకువచ్చారు. చిలకలూరిపేటరోడ్డు, గుంటూరు రోడ్డుకు మధ్యలో ఉన్న డంపింగ్‌యార్డుతో టిడ్కో ఇళ్ళకు సమస్యలు అధికమవుతున్నాయన్నారు. టిడిపి హయాంలో టిడ్కో ఇళ్ళను నిర్మించడం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వం అక్కడ నిర్లక్ష్యం వహించిందన్నారు. టిడిపి లబ్దిదారుల పేర్లను తొలగిస్తే కోర్టుకు వెళ్లి తీసుకువచ్చామన్నారు. మంచినీరు, విద్యుత్ సరఫరా, డ్రైయినేజీ వ్యవస్థ, మౌళిక వసతులు ఉన్నాయన్నారు. అయితే డంపింగ్‌యార్డు నుండి వచ్చే వాసన, పొగ టిడ్కో ఇళ్ళ లబ్దిదారులకు, నివాసితులకు సమస్యగా ఉన్నట్లు తెలిపారు. డంపింగ్‌యార్డు అక్కడి నుండి తొలగించేందుకు నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర ప్రగతికి అసెంబ్లీ సమావేశాలు బాటలు వేశాయి : నాగోతు శౌరయ్య



**నరసరావుపేట, నవంబర్ 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రగతికి అసెంబ్లీ సమావేశాలు దోహదపడ్డాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేశాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గత వైకాపా పాలనలో అసెంబ్లీ సమావేశాలు అంటే అప్పటి సిఎం జగన్‌ను ప్రశంసించేందుకు ప్రతిపక్ష నాయకులను ధూషించేందుకు మాత్రమే నడిచేవన్నారు. నేటి కూటమి పాలనలో అసెంబ్లీ సమావేశాలు ప్రజా సమస్యల ఎజెండాగా జరుగుతున్నాయన్నారు. శాసనసభ గౌరవాన్ని, ప్రతిష్ఠను పెంచే విధంగా సిఎం చంద్రబాబు సభను నడిపారన్నారు. అదే విధంగా గ్రామాల అభివృద్ధికి ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ చట్ట సవరణ బిల్లు, ప్రొబిషన్ వంటి బిల్లులు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ టీచర్లపై గతంలో ఉన్న కేసులు తొలగిస్తామని చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏపి అభివృద్ధికి అవసరమైన అనేక సంస్థలతో నారా లోకేష్ నాయకత్వంలో ఒప్పందాలు జరగడం ఆహ్వానిస్తున్నామన్నారు. అమరావతి నిర్మాణానికి, పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కేంద్రం నుండి నిధులు తీసుకురావడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందున్నారని ఈ సందర్భంగా నాగోతు శౌరయ్య తెలియజేశారు.

## ప్రైవేట్ కళాశాల ఇంటర్ విద్యార్థిని మృతి



**నరసరావుపేట క్రైం, నవంబర్ 16 ప్రభాతవార్త :** నరసరావుపేటలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అనూష శనివారం హాస్టల్ భవనం నుండి దూకి బలవన్మరణానికి పాల్పడింది. బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామం నుండి ఇంటర్ చదివేందుకు అనూష ప్రైవేట్ కళాశాలలో చేరింది. తరగతి గదిలో పెన్ను విషయంలో స్నేహితులు తనపై అపనింద మోపారనే అవమానంతో మనస్థాపం చెందిన మూడవ అంతస్తు నుండి అనూష కిందకు దూకింది. కళాశాల యాజమాన్యం హుటాహుటిన వైద్యశాలకు తరలించినప్పటికీ చికిత్స పొందుతూ అనూష మృతిచెందింది. అనూష మృతిపై తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. ఆర్డీవో కె.మధులత, పోలీస్‌శాఖ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కళాశాలలో విచారణ చేపట్టారు. విద్యార్థులతో పాటు కళాశాల అధ్యాపకులను ఆర్డీవో విచారించారు. కాగా అనూష మృతిపై కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మైనీడి శ్రీనివాసరావు విచారం వ్యక్తం చేశారు. స్నేహితుల మధ్య చిన్నపాటి వివాదం ఆత్మహత్యకు దారి తీసిందని వారు తెలియజేశారు.

## మురికిపూడి హైస్కూల్‌కు ఎస్‌బిఐ రూ5.30లక్షల ఖరీదు చేసే ఫర్నీచర్ అందచేత




**చిలకలూరిపేట, నవంబర్16, ప్రభాతవార్త:** మండలంలోని మురికిపూడి హైస్కూల్‌కు స్థానిక స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ వారు శనివారం రూ5.30 లక్షలు విలువచేసే వివిధ రకాల ఫర్నీచర్‌ను అందచేశారు. ఈ సందర్బంగా పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్‌బిఐ డిజియం కృష్ణకుమార్ ప్రభు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాలని విద్యార్దులకు తెలియచేశారు. విద్యార్దులు మానవవిలువలతో చదువుకోవాలని ఆర్యం గుణేశ్వరరావు తెలియచేశారు. స్థానిక చిలకలూరిపేటబ్రాంచ్ మేనేజర్ పి రమణమ్మ ద్వారా పాఠశాలకు రూ5.30 లక్షలు విలువచేసే వివిధ రకాల ఫర్నీచర్‌ను అందచేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి ధనలక్ష్మీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వవిద్యార్ది సంఘం కార్యదర్శి సుంకర కొండలరావు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్దిని, విద్యార్దులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకశక్తిని వెలికితీయవచ్చు




**కొల్లిపర, నవంబరు 16 ప్రభాతవార్త:** చిత్రలేఖనం పోటీలు నిర్వహించటం ద్వారా విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకశక్తిని వెలికితీయవచ్చుని గ్రంధాయాధికారి సుబ్బారావు పేర్కొన్నారు. మండలంలో గుదిబండివారిపాలెం, తూములూరు, మున్నంగి శాఖా గ్రంధాలయాలలో గ్రంధాలయాధికారులు సుబ్బారావు, సత్యమ్మ, బి.నాగసాంబశివ నాయక్ పర్యవేక్షణలో జరుగుతున్న 57 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు చిత్రలేఖనం, డిబెట్, వ్యాచరచన, స్పోర్ట్స్ పోటీలు నిర్వహించారు. కొల్లిపర గ్రంధాలయంలో జరిగిన కార్యక్రమంలో సుబ్బారావు మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలు మరచిపోకుండా భద్రపరిచే బాండాగారం గ్రంధాలయం అన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, మహిళలకు చివరి రోజున బహుమతి ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు, మహిళలకు మ్యూజికల్‌ఛైర్స్ ఆటలపోటీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో గ్రామపెద్దలు భీమవరపు సాంబిరెడ్డి, అవుతు వేమారెడ్డి, కొండా కిషోర్‌రెడ్డి, హనుమంత్, గ్రామస్తులు. పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ గ్రామ్ స్వరాజ్ వెబ్‌సైట్‌పై సిబ్బందికి శిక్షణ



**అమృతలూరు, నవంబర్ 16, ప్రభాతవార్త:** 2025-26 ఆర్థిక సంవత్సరం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, డిజిటల్ అసిస్టెంట్స్, విఓపి ప్రెసిడెంట్‌లకు, మండల పరిషత్ కారాృలయం సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లకు శనివారం శిక్షణ నిర్వహించారు. శిక్షణలో శిక్షకులు ఎంపిడిఓ బి.మారుతీ శేషమాంబ, పంచాయతీ కార్యదర్శి కళ్యాణి, మండల డెటాఎంట్రీ ఆపరేటర్ విరేంద్ర పంచాయతీల ఆదాయ, వ్యయాలు, పలు అంశాలు "ఈ గ్రామ్ స్వరాజ్ వెబ్‌సైట్"లో ఎలా నమోదు చేయాలో వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్, ఎంఇఓ2 కె.రమేష్‌బాబు, ఏపిఎం ఎస్‌పి.రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమ నాయకులకు నివాళులర్పించిన ప్రముఖులు

**నరసరావుపేట టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త :** గ్రంథాలయాల ఉద్యమ నాయకులైన పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్.ఆర్.రంగనాధన్‌కు శనివారం ప్రముఖులు నివాళులర్పించారు. గ్రంథాలయ అధికారి యడ్లపాటి రాధ ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖులు చేరెడ్డి మస్తాన్‌రెడ్డి, స్వర్ణ చిన్నరామిరెడ్డి, రత్నాకరం రాము తదితరులు పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయాల అభివృద్ధికి మహనీయులు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. వివిధ పాఠశాలల నుండి 3,4,5 తరగతుల విద్యార్థులు మ్యూజికల్ ఛైర్స్ పోటీలలో పాల్గొన్నారు.

